ప్రకాశం జిల్లా　　　　　　　　　　　　　　　　　　　　　　　తేది:05.04.2024

డా. బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సంధర్భంగా ఘన నివాళులు అర్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐ.పి.యస్ గారు

ప్రముఖ స్వాత్రంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ గారు దేశ దేశ స్వాతంత్రోద్యమం, సామాజిక సంస్కరణోద్యమాలు ద్వారా విశిష్టమైన స్థానాన్ని పదిల పరుచుకున్నారన్నారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సమసమాజ స్థాపనకు పాటుపడిన కృషీవలుడని, మంచి నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్మరణీయుడయ్యాడన్నారు. అట్టడుగు వర్గాల అభున్నతికి, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పాటుపడ్డారని, భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని పొందుపరచడంలో ప్రముఖ పాత్ర పోషించారని, మంచి ప్రజానాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, పరిపాలనాదక్షుడిగా ప్రజలచేత ఆప్యాయంగా"బాబూజీ" అని పిలిపించుకున్నారన్నారు. అలాంటి మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ASP (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, AR అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, కనిగిరి డిఎస్పీ  రామరాజు, దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, AR DSP చంద్ర శేఖర్, సీఐలు, ఆర్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




Baba Jagjivan Ram



